Registered No. HSE/49. [Price : Rs. 1.20 Paise]

RIGHT TO INFORMATION

# ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

**No.1]** HYDERABAD, MONDAY, MARCH 16, 2015.

## ANDHRA PRADESH BILLS

### ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 16th March, 2015.

L. A. BILL NO. 1 OF 2015.

A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH MUNICIPALITIES ACT, 1965, THE ANDHRA PRADESH URBAN AREAS (DEVELOPMENT) ACT, 1975 AND THE CAPITAL REGION DEVELOPMENT AUTHORTITY ACT, 2014.

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Sixty Sixth Year of the Republic of India as follows :-

1. (1) This Act may be called the Andhra Pradesh Municipalities, the Andhra Pradesh Urban Areas (Development) and the Andhra Pradesh Capital Region Development Authority (Amendment) Act, 2015. Short title and Commencement.

(2) It shall come into force on such date, as the Government may by notification, appoint.

Amendment of section 218-A, Act, No. 6 of 1965

2. In the Andhra Pradesh Municipalities Act, 1965, in section 218-A, for the expression "as on the date of commencement of the Andhra Pradesh Municipal Laws and Urban Areas (Development) (Second Amendment) Act, 2008", the expression "as on 31-12-2014" shall be substiuted.

Amendment of section 46-A, Act, No. 1 of 1975

3. In the Andhra Pradesh Urban Areas (Development) Act, 1975, in section 46-A, for the expression "as on the date of commencement of the Andhra Pradesh Municipal Laws and Urban Areas (Development) (Amendment) Act, 2008", the expression "as on 31-12-2014" shall be substituted.

Amendment of Act, No. 11 of 2014

4. In the Andhra Pradesh Capital Region Development Authority Act, 2014, after section 108, the following new section shall be inserted, namely :-

"Regulation and Penalization of buildings constructed unauthorisedly or in deviation of sanctioned plan

108-A. Notwithstanding anything contained in the Act, in the case of Gram Panchayats falling in the 'Capital Region' except those included in the 'Capital City Area', the Commissioner and in case of Municipal Corporation , Municipality or Nagar Panchayat constuituted under relevant Acts, the respective Municipal Commissioner may regulate and penalize buildings constructed by the owner, or by an individual as the case may be, unauthorizedly or in deviation of the sanctioned plan as on 31st day of December, 2014 as a onetime measure as per the procedure and by levying such penal amount as may be prescribed and upon payment of such amount, all pending or contemplated proceedings and action of enforcement shall be deemed to have been withdrawn and the competent authority shall issue necessary occupancy Certificate to the owner or the individual as the case may be" :

## STATEMENT OF OBJECTS AND REASONS

1. Andhra Pradesh has experienced rapid growth of urbanization during the last five decades. Further, the State has been making rapid strides in economic development in the recent past. Consequently, the migration to urban areas from villages has increased manifold. There is great spurt in construction activity to meet the increased demand for buildings due to general economic development and migration from rural areas. In this process of development, it is noticed that large number of unauthorized layouts and unauthorized buildings are cropping up in all urban areas.

2. Government with a view to regulate the unauthorized constructions has come up with a pragmatic solution namely penalization of unauthorized construction and constructions in deviations of the sanctioned plan in order to help the people to bring unauthorized constructions into planning fold and also to remove the threat or fear of demolition. It is an opportunity for the public for their benefit to get their unauthorized constructions regulated. To give effect to the above policy relevant Municipal Laws have been amended by Act No. 9 of 2008 for this purpose and Statutory Rules have been issued for implementation of Compulsory Disclosure Scheme for penalization and regulation of unauthorizedly constructed buildings and buildings constructed in deviation to the sanctioned plan.

3. In pursuance of the above, 1,43,690 applications have been filed from 1-2-2008 to 31-5-2013 for regulation and penalization of unauthorized constructions and deviations to sanctioned plan of which 1,01,384 applications have been disposed off and rejecting 42,306 applications.

4. Several steps were initiated in the recent years from 2008 to 2013 to prevent unauthorized constructions by amending Municipal Law by Act No. 6 of 2008 to seal the premises of unauthorized constructions and to treat the unauthorized construction activity as cognizable offence, by introduction of Andhra Pradesh Building Rules, 2012 and by amending Municipal Laws by Act No. 15 of 2013 for levy of property tax with penalty on unauthorized constructions ranging from twenty five percent to hundred percent of property tax as penalty depending on the level of unauthorized constructions.

5. Inspite of taking several steps as stated above to prevent unauthorized constructions and regularizing as many as 1,01,384 buildings which are unauthorizedly constructed or deviations to sanctioned plans as on 15.12.2007 during the period from 2008-13 it is noticed that large number of unauthorized constructions and deviations to sanctioned plans are further made in ULBs. There is need for re-introduction of Building Penalization Scheme to regulate and penalize the construction of buildings made unauthorizedly or in deviation of the sanctioned plan as on 31.12.2014, among others, for the following reasons :-

(i) Several owners who have constructed buildings unauthorizedly or made deviation to sanctioned plans could not get their buildings regulated and penalized due to lack of awareness about earlier Building Penalization Scheme.

(ii) Previous Building Penalization Scheme enabled several owners to make their buildings comply with fire safety norms and the building owners who could not avail this opportunity and buildings constructed after 15-12-2007 may be permitted to make their buildings comply with fire safety norms.

(iii) To ensure planned development of the ULBs leading to improvement in the quality of life of citizens.

(iv) Restoration of parking space in commercial buildings before regulation and penalization of such buildings.

(v) To enable newly constituted Municipalities to avail the benefit of Building Penalization Scheme.

(vi) To reduce the litigation in several Courts.

(vii) To motivate the owners to construct buildings as per Rules and to avoid recurring penalty on unauthorized constructions, which is burdensome.

6. Obejects of Re-introduction of Building Penalization Shceme,-

(i) To penalize each and every building constructed unauthorizedly or in deviation of the sanctioned plan so as to create deterrence against any such practice.

(ii) To bring all the unauthorized constructions into planning fold and to regulate the development in urban areas.

(iii) To provide an opportunity to the owners of the buildings to regulate and penalize their unauthorized constructions and deviations made to the sanctioned plan.

(iv) To provide relief to several persons who have purchased buildings without any knowledge about the building regulations.

7. Accordingly it has been decided to amend section 218-A of the Andhra Pradesh Municipalities Act, 1965 and section 46-A of the Andhra Pradesh Urban Areas (Development) Act, 1975. A consequential amendment to the Andhra Pradesh Capital Region Development Authority Act, 2014 has become necessary and hence decided to amend the said Acts.

8. The Bill seeks to give effect to the above decision.

**Dr. P. NARAYANA,**
Minister for Municipal Administration &
Urban Development, Urban Water Supply
and Urban Planning.

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Cluse 1(2) of the Bill authorizes the Government to issue notifications and make rules in respect of the matters specified therein and generally to carryout the purposes of the Act. All such notifications issued or rules so made, which are intended to cover matters mostly of procedural in nature are to be laid on the table of the both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provision of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

**Dr. P. NARAYANA,**
Minister for Municipal Administration &
Urban Development, Urban Water Supply
and Urban Planning.

## MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The Andhra Pradesh Municipalities, the Andhra Pradesh Urban Areas (Development) and the Andhra Pradesh Capital Region Development Authority (Amendment) Act, 2015, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**Dr. P. NARAYANA,**
Minister for Municipal Administration &
Urban Development, Urban Water Supply
and Urban Planning.

**K. SATYANARAYANA RAO,**
Secretary to State Legislature (I/c).

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2015, మార్చి 16వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2015 లోని 1వ శాసనసభ బిల్లు

## ఆంధ్రప్రదేశ్ పురపాలికల చట్టము, 1965, ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంతముల (అభివృద్ధి) చట్టము, 1975 మరియు ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ చట్టము, 2014లను ఇంకనూ సవరించుటకైన బిల్లు

భారత ప్రజారాజ్యపు అరవై ఆరవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది :-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ పురపాలికలు, ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంతముల (అభివృద్ధి) మరియు ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(సవరణ) చట్టము, 2015 అని పేర్కొనవచ్చును.

(2) ఇది ప్రభుత్వము అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

218-ఏ పరిచ్ఛేదము నకు సవరణ. 1965లోని 6వ చట్టము.

2. ఆంధ్రప్రదేశ్ పురపాలికల చట్టము, 1965లోని 218-ఏ పరిచ్ఛేదములో "ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనముల మరియు పట్టణ ప్రాంతముల (అభివృద్ధి) (రెండవ సవరణ) చట్టము, 2008 ప్రారంభమైన తేదీనాటికి" అను పదబంధమునకు బదులుగా "31-12-2014న" అను పదబంధమును ఉంచవలెను.

46-ఏ పరిచ్ఛేదము నకు సవరణ. 1975లోని 1వ చట్టము

3. ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంతముల (అభివృద్ధి) చట్టము, 1975లోని 46-ఏ పరిచ్ఛేదములో, "ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనముల మరియు పట్టణ ప్రాంతముల(అభివృద్ధి) (సవరణ) చట్టము, 2008 ప్రారంభమైన తేదీనాటికి" అను పదబంధమునకు బదులుగా "31-12-2014న" అను పదబంధమును ఉంచవలెను.

2014లోని 11వ చట్టమునకు సవరణ.

4. ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ చట్టము, 2014లోని 108వ పరిచ్ఛేదము తరువాత, ఈ క్రింది కొత్త పరిచ్ఛేదమును చొప్పించవలెను, అదేదనగా :-

"అనధీకృతంగాను లేదా మంజూరైన ప్లానుకు అనుగుణంగా లేని భవన నిర్మాణముల క్రమబద్ధీకరణ మరియు జరిమానా విధించుట.

108-ఏ. ఈ చట్టములో ఏమి ఉన్నప్పటికిని 'రాజధాని నగర ప్రాంతము'లో చేర్చబడినవి మినహా, 'రాజధాని ప్రాంతము'లోనికి వచ్చు గ్రామ పంచాయితీల విషయంలో కమీషనరు మరియు సంబంధిత చట్టముల క్రింద ఏర్పాటు చేయబడిన పురపాలక కార్పొరేషను, పురపాలిక లేదా నగర పంచాయితీ విషయంలో ఆయా పురపాలక కమీషనరు, 2014 డిసెంబరు 31వ తేదీ నాటికి అనధీకృతంగా లేదా ప్లానుకు అనుగుణంగా లేకుండా సొంతదారుచే లేదా సందర్భానుసారము ఒక వ్యక్తిచే నిర్మాణము చేయబడిన భవనములను, ఒకే పర్యాయం అవకాశము ఇచ్చే చర్యగా, ప్రక్రియననుసరించి మరియు విహితపరచబడునట్టి జరిమానా మొత్తమును విధించుట ద్వారా క్రమబద్ధీకరించవచ్చును మరియు జరిమానా విధించవచ్చును మరియు అట్టి మొత్తమును చెల్లించిన మీదట, పెండింగులో ఉన్న లేక ఉద్దేశించబడిన అన్ని ప్రొసీడింగులు మరియు అమలు చర్యలను ఉపసంహరించినట్లు బావించవలెను మరియు సమర్థ ప్రాధికారి సొంతదారుకు లేక సందర్భానుసారంగా ఆ వ్యక్తికి అవసరమైన స్వాధీనపు ధృవపత్రమును జారీ చేయవలెను".

## ఉద్దేశాలు - కారణాలు

1. ఆంధ్రప్రదేశ్ గత ఐదు దశాబ్దాల కాలంలో పట్టణీకరణ వేగవంతంగా అభివృద్ధి చెందడం చవిచూసింది. తదుపరి, రాష్ట్రం ఇటీవల కాలంలో ఆర్థికాభివృద్ధిలో వేగవంతమైన బాటలు వేసింది. పర్యవసానంగా, గ్రామాల నుండి పట్టణ ప్రాంతాలకు వలసలు ముమ్మరంగా పెరిగాయి. సాధారణ ఆర్థికాభివృద్ధి, గ్రామీణ ప్రాంతాల నుండి వలస కారణంగా భవనముల కొరకు పెరుగుతున్న అవసరాలను తీర్చడానికి నిర్మాణ కార్యకలాపంలో గణనీయంగా పెరుగుదల ఏర్పడింది. ఈ అభివృద్ధి ప్రక్రియలో అన్ని పట్టణ ప్రాంతాలలోను అనేక అనధికార లే అవుట్లు, అనధికార భవన నిర్మాణాలు విస్తారంగా పెరిగాయని గమనించడమైనది.

2. ప్రభుత్వం, అనధికార నిర్మాణాలను క్రమబద్ధీకరించే ఉద్దేశంతో, ఎదురయ్యే సమస్యలను ఆచరణీయంగా పరిష్కరించుటకు ముందుకు వచ్చింది. అవేవనగా, అనధికార నిర్మాణాలను ప్రణాళికా పరిధిలోకి తీసుకొని రావడానికి మరియు కూల్చివేయబడుతాయన్న ఆందోళన లేదా భయాన్ని తొలగించుటకై ప్రజలకు సహాయం చేసే ఉద్దేశంతో అనధికార నిర్మాణములు మరియు మంజూరైన ప్లానులకు అనుగుణంగా లేని భవన నిర్మాణాలపై జరిమానాలను విధించటం, ప్రజలు తమ యొక్క అనధికార నిర్మాణాలను క్రమబద్ధీకరించుకొనుటకువారి ప్రయోజనార్థం వారికి అవకాశాన్ని ఇవ్వడం. పైన పేర్కొన్న విధానాన్ని అమలుపరచుటకై ఇందు నిమిత్తం, సంబంధిత పురపాలక శాసనములను 2008లోని 9వ చట్టము ద్వారా సవరణ చేయడమైనది మరియు అనధికారికంగా నిర్మించిన భవనములకు, మంజూరైన ప్లానుకు అనుగుణంగా లేకుండా నిర్మించిన భవనములకు జరిమానా విధించి, క్రమబద్ధీకరించుటకై నిర్బంధ వెల్లడి పథకమును అమలు చేయుట కొరకు శాసనపరమైన నియమములను జారీ చేయడమైనది.

3. అనధికార నిర్మాణములను, మంజూరైన ప్లానుకు అనుగుణంగా లేని నిర్మాణములను క్రమబద్ధీకరించుట మరియు జరిమానా విధించుట కొరకు 1-2-2008 నుండి 31-5-2013 వరకు దాఖలైన పైన పేర్కొన్న 1,43,690 దరఖాస్తులకు గాను 1,01,384 దరఖాస్తులను పరిష్కరించడమైనది, 42,306 దరఖాస్తులను తిరస్కరించడమైనది.

4. 2008లోని 6వ చట్టము ద్వారా పురపాలక శాసనమును సవరణ చేస్తూ అనధికార నిర్మాణములను నివారించుటకై 2008 నుండి 2013 వరకు గల ఇటీవలి సంవత్సరాలలో అనేక చర్యలను ప్రారంభించడమైనది. అవి, అనధికార నిర్మాణాల స్థాయిని బట్టి జరిమానాగా ఆస్తి పన్ను ఇరవై ఐదు శాతం నుండి వంద శాతం వరకు అనధికార నిర్మాణాలపై జరిమానాతో ఆస్తి పన్ను విధింపు కొరకు 2013లోని 15వ చట్టం ద్వారా పురపాలక శాసనాలను సవరణ చేయడంతో పాటు, ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ నియమావళి, 2012ను ప్రవేశ పెట్టడం ద్వారా అనధికార నిర్మాణాల ఆవరణను సీలు వేయడం మరియు అనధికార నిర్మాణ కార్యకలాపాన్ని విచారణ యోగ్యమైన నేరంగా పరిగణించవలెను.

5. అనధికార నిర్మాణాలను నివారించడం కోసం పైన పేర్కొన్న విధంగా అనేక చర్యలు తీసుకున్నప్పటికి, 2008 నుండి 2013 వరకు గల కాలంలో 15-12-2007 నాటికి అనధికారికంగా నిర్మించిన లేదా మంజూరైన ప్లానులకు అనుగుణంగా లేకుండా నిర్మించిన దాదాపు 1,01,384 భవనాలను క్రమబద్ధీకరించినప్పటికి, అనధికార నిర్మాణాలు, మంజూరైన ప్లానులకు అనుగుణంగా లేని నిర్మాణాలు ఎన్నెన్నో యు.ఎల్.బి.లలో జరుగుతున్నాయని గమనించడమైనది. ఈ క్రింది కారణాలపై, 31-12-2014 తేదీ నాటికి, ఇతరమైన వాటితోపాటు అనధికారికంగా లేదా మంజూరైన ప్లానుకు అనుగుణంగా లేకుండా నిర్మించిన భవన నిర్మాణాలను క్రమబద్ధం చేయుటకు జరిమానా విధించుటకు భవన నిర్మాణములపై జరిమానా విధింపు పథకమును తిరిగి ప్రవేశ పెట్టుట ఎంతైనా అవసరం :-

(i) మునుపటి భవన నిర్మాణములపై జరిమానా విధింపు పథకము గురించి అవగాహన లేని కారణంగా అనధికారికంగా లేదా మంజూరైన ప్లానులకు అనుగుణంగా లేకుండా నిర్మించిన భవన నిర్మాణాల సొంతదారులైన అనేకమందికి వారి యొక్క భవనములు క్రమబద్ధీకరించబడుటకు, జరిమానా విధించబడుటకు వీలుకలుగలేదు.

(ii) మునుపటి భవన నిర్మాణములపై జరిమానా విధింపు పథకము అనేకమంది సొంత దారులకు వారియొక్క భవనములను అగ్నిమాపక భద్రత ప్రమాణాలను పాటిస్తూ క్రమబద్ధీకరించుకొనుటకు వీలు కల్పించింది. ఈ అవకాశమును వినియోగించు కొనలేకపోయిన మరియు 15-12-2007 తర్వాత నిర్మించిన భవనముల భవన నిర్మాణ సొంతదారులను అగ్నిమాపక భద్రత ప్రమాణాల పాటింపుతో వారి యొక్క భవనములను క్రమబద్ధీకరించుకొనుటకు అనుమతించవచ్చును.

(iii) పౌరుల జీవన ప్రమాణంలో మెరుగుదలకు దోహదపడే యు.ఎల్.బి.ల యొక్క ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి ఉండేటట్టు చూడటం.

(iv) అట్టి భవనములను క్రమబద్ధీకరించుటకు, జరిమానా విధించుటకు ముందు వాణిజ్య భవనములలో పార్కింగు స్థలమును పునరుద్ధరించడం.

(V) భవన నిర్మాణములపై జరిమానా విధింపు పథకము యొక్క ప్రయోజనమును వినియోగించుకొనుటకై కొత్తగా ఏర్పాటైన పురపాలికలకు వీలుకల్పించడం.

(vi) అనేక న్యాయస్థానములలో వ్యాజ్యములను తగ్గించడం.

(vii) నియమాల ప్రకారం భవనములను నిర్మించుకొనుటకు, అనధికార నిర్మాణాలపై

పెనుభారం కాగల ఆవృత జరిమానాను నివారించుటకు సొంతదారులను కార్యోన్ముఖులను చేయడం.

6. భవన నిర్మాణములపై జరిమానా విధింపు పథకమును తిరిగి ప్రవేశపెట్టుట, దాని లక్ష్యములు ,-

(i) ఏదేని అట్టి కార్యకలాపమును అడ్డుకునే ఉద్దేశంతో అనధికారికంగా నిర్మించిన లేదా మంజూరైన ప్లానుకు అనుగుణంగా లేకుండా నిర్మించిన ప్రతియొక భవనమునకు జరిమానా విధించుట.

(ii) అనధికారిక నిర్మాణములన్నింటిని ప్రణాళికాబద్ధమైన పరిధిలోనికి తీసుకొని వచ్చుట మరియు పట్టణ ప్రాంతాలలో అభివృద్ధిని క్రమబద్ధం చేయుట.

(iii) అనధికార నిర్మాణాలు మరియు మంజూరైన ప్లానుకు అనుగుణంగా లేకుండా చేసిన నిర్మాణాల విషయంలో భవన నిర్మాణ సొంతదారులు వాటిని క్రమబద్ధం చేసుకొనబడుటకు, జరిమానా విధింపబడుటకు వారికి అవకాశం కల్పించడం.

(iv) భవన నిర్మాణ వినిమయముల గురించి ఎటువంటి అవగాహన లేకుండా భవనములను కొనుగోలు చేసిన అనేకమంది వ్యక్తులకు ఉపశమనం కలిగించుట.

7. తదనుసారంగా, ఆంధ్రప్రదేశ్ పురపాలికల చట్టము, 1965లోని 218-ఏ పరిచ్ఛేదమును, ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంతముల (అభివృద్ధి) చట్టము, 1975లోని 46-ఏ పరిచ్ఛేదమును సవరించుటకు నిర్ణయించడమైనది. ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ చట్టము, 2014కు అనుషంగికమైన సవరణ అవసరం అవుతుంది. కాబట్టి సదరు చట్టములను సవరించుటకు నిర్ణయించడమైనది.

8. ఈ బిల్లు పై నిర్ణయములను అమలుపరచుటకు ఉద్దేశించుచున్నది.

**డా. పి. నారాయణ,**
పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి,
పట్టణ మంచినీటి సరఫరా మరియు
పట్టణ ప్రణాళిక శాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండము 1(2)లో నిర్దిష్టపరచిన విషయములకు సంబంధించి అధిసూచనలను జారీ చేయుటకు మరియు నియమములను చేయుటకు మరియు సాధారణముగా ఈ చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారము ఇచ్చుచున్నది. అట్లు జారీ చేసిన అధిసూచనలు లేదా అట్లు చేసిన అన్ని నియమములు చాలా వరకు ప్రక్రియాపరమైన స్వభావము గల విషయాలకై ఉద్దేశించినవే. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షము నందు ఉంచవలెను. అవి శాసన మండలి చేయు ఏవేని మార్పులకు లోబడి ఉండును.

కాబట్టి ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధన సాధారణమైనది మరియు ప్రధానంగా ప్రక్రియా పరమైన విషయముల కొరకు ఉద్దేశింపబడినది.

డా. పి. నారాయణ,
పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి,
పట్టణ మంచినీటి సరఫరా మరియు
పట్టణ ప్రణాళిక శాఖ మంత్రి.

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ

ఆంధ్రప్రదేశ్ పురపాలికల, ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంతముల (అభివృద్ధి) మరియు ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సవరణ) చట్టము, 2015ని రాష్ట్ర శాసన మండలి ఆమోదించిన పిమ్మట, భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

**డా. పి. నారాయణ,**
పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి,
పట్టణ మంచినీటి సరఫరా మరియు
పట్టణ ప్రణాళిక శాఖ మంత్రి.

**కె. సత్యనారాయణరావు,**
రాష్ట్ర శాసనమండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి)

Printed by the Commissioner of Printing, at A.P. Legislative Assembly
Printing Press, Hyderabad.